

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,27 జులై 2025

8 పేజీలు

## గోవా నూతన గవర్నర్‌గా
# అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం





**కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, గోవా సీఎంతో భేటీ**

**గోవా/భీమవరం,సూర్యబ్యూరో :** గోవా రాష్ట్ర నూతన గవర్నర్ గా సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజు గోవాలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. శనివారం ఉదయం గోవా రాజ్ భవన్ లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ గజపతి రాజును కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శాలువాతో సత్కరించి, పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సంస్కృతి, ఆధ్యాత్మికత, పరిపాలనలో సమతుల్యత ఉన్న నాయకుడిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకున్న అశోక్‌గజపతిరాజు గోవారాష్ట్ర అభివృద్ధిలో మరింతకీలకంగాఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీబిజెపిరాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను వారినివాస కార్యాలయంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో భేటీ అయ్యి ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం,అభివృద్ధి, పార్టీ బలోపేతం వంటి కీలక అంశాలపై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చర్చించారు.

## కాళీపట్నం భూ సమస్యలకు
# త్వరలో పరిష్కారం

**రాష్ట్రంలో భూహక్కు పత్రాలున్న కేసులు పరిశీలనకు ప్రాధాన్యత**

**రాష్ట్ర రెవిన్యూ, రిజిష్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాళీపట్నం జమిందారి భూముల శాశ్వత హక్కు పట్టాలు, 22ఎ భూ సమస్యలు, అన్ సెటిల్డ్ ఎస్టేట్ భూ సమస్యలకు సంబంధించి జరిగిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాళీపట్నం రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు అధ్యయనం చేసి త్వరలో పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా భూమికి సంబంధించి హక్కు పత్రాలు ఉన్న కేసులు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏ విధమైన పత్రాలు లేని హక్కుదారులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇనామ్ ఎస్టేట్ యబాలిష్ యాక్ట్ కు సంబంధించి 130 సమస్యలుపరిశీలనలో ఉన్నా యని, వాటిని సామరస్యంగా పరిష్కారం చేయటం జరుగుతుందని అన్నారు. 22-ఎ నిషేదిత భూ జాబితాలో పొరపాటుగా భూములు నమోదు అయి ఉంటే వాటిని పరిశీలించి తొలగించడానికి జిల్లా కలెక్టర్‌కు అధికారం ఇవ్వటం జరిగిందన్నారు. నరసాపురం గ్రామీణ మండలంలో గతంలో ఇచ్చిన జిరాయితీ భూములు సింగోడియన్ ద్వారా ఇచ్చిన పట్టాదారుల సమస్యలు పరిష్కారానికి

- తరువాయి 2లో..

## పేదల వైద్యానికి వరం
# సిఎం సహాయనిధి

**మంత్రి కొలుసు పార్థ సారధి**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** పేదల మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగానిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లి మండల పరిధి కొత్త ఈదర గ్రామానికి చెందిన ఎమ్.పావని కుటుంబానికి రూ 6లక్షల ఎల్.ఓ.సీ పత్రాలను శనివారం మంత్రి కొలుసు పార్థసారధి అందజేశారు. ఈసందర్భంగా ఎల్.ఓ.సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత

- తరువాయి 2లో..

# మార్గదర్శిలు ముందుకు రావాలి

**పీ4 అమలులో అధికారులు లక్ష్యాలను అధిగమించాలి**

**ఏలూరులోని 23,24 వార్డులలో కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటాను**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వెల్లడి**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక పవర్ పేట వినాయక గుడివద్ద శనివారం 23,24వార్డు సచివాలయాలకుసంబంధించివార్డు సచివాలయం ప్రాంగణంలో పీ4 బంగారు కుటుంబాలు మార్గ దర్శకులు సదస్సులో జిల్లాకలెక్టరు కె.వెట్రి సెల్వి,నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సంయుక్తంగా పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా దేశానికే ఆదర్శంగా

- తరువాయి 2లో..

## రోడ్డు ప్రమాదంలో పాలకొల్లుకు చెందిన డి.ఎస్.పి చక్రధర్ రావు మృతి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాలకొల్లు 17వ వార్డు అత్తుగొట్ల పాలెంకి చెందిన డి.ఎస్.పి మేక చక్రధర్‌రావు (51)శనివారం వేకుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికి అక్కడేమృతి చెందారు. ఆయనతోపాటు మరో డీఎస్పీ మృతిచెందగా,అదనపు ఎస్పీ,కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాల య్యాయి. ఈదుర్ఘటన పూర్వపరాలు ఈవిధంగా ఉన్నాయి.ఒక కేసు విచారణ నిమిత్తం పర్యటనకు వెళ్లిన తెలంగాణ రాష్ట్రంలోని

- తరువాయి 2లో..

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో
# ప్రజలకు అభివృద్ధి

**- సంక్షేమ ఫలాలు**

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**





**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో సంక్షేమం-అభివృద్ధి జరుగుతుందని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు శనివారం పాలకోడేరు, వేంద్ర కొండేపూడి గ్రామాల్లో రఘురామ కృష్ణంరాజు,కలెక్టర్‌నాగరాణి పలు అభివృద్ధి కార్యక్రమాల కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పాలకోడేరులో సచివాలయం, రైతుసేవా కేంద్రం, హెల్త్‌సెంటర్ భవనాలు నిర్మించు కోవటం జరిగింది అన్నారు. ఈ భవనాలకు రోడ్డు గురించి సర్వే చేసి10 రోజుల్లో ఏర్పాటు చేసి, కరెంటు కూడా ఇస్తామని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు అవసరం అని అన్నారు. రాబోయే రోజుల్లో

- తరువాయి 2లో..

# వసతి గృహంలో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలి





## న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక శనివారపు పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు.వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, వారందరికీ మెనూ ప్రకారం ఆహార పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు వండిన ఆహార పదార్థాలను స్వయముగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రతి నెలలో తనిఖీలలో భాగముగా ఈరోజు బాలుర వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని, బాలురకు అందిస్తున్న వసతుల పై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.ఆహార పదార్థాలు నాణ్యత విషయంలో రాజీ పడవద్దని,ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని అన్నారు.అలాగే విద్యార్థులు సైన్స్ టీచరు కొరత ఉందని తెలియజేశారని ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంటు శ్రీవల్లి,న్యాయవాది తుమరాడ వెంకటేశ్వరరావు,వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాలలో పందులను పెంచితే చర్యలు

## నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ హెచ్చరిక




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజారోగ్యానికి చేటుచేసే పందుల పెంపకాన్ని జనావాసాలలో చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భాను ప్రతాప్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో పందుల సంచారంపై ప్రజల ఫిర్యాదు మేరకు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందిచే తనిఖీలు చేయించారు. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది ఆ ప్రాంతంలో తనిఖీలు జరిపి పందుల యజమానులను పిలిచి హెచ్చరించారు.జనావాసాలలో పందుల పెంపకం, పందుల సంచారం ఉంటె సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పందుల పెంపకాన్ని ఊరిచివర జనావాసాలకు దూరంగా మార్పు చేసుకోవాలని పందుల పెంపకందార్లకు నగరపాలక శానిటరీ ఇన్స్పెక్టర్ వేణు. సిబ్బంది కౌన్సిలింగ్ ఇచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, మెడికల్ వ్యర్థాలు వేయడంతో ఆసుపత్రి ఆవరణ అంతా అపరిశుభ్ర వాతావరణంగా ఉందని, ఆసుపత్రిలో పారిశుద్ధ్య సిబ్బంది ఆసుపత్రి ఆవరణలో చెత్త, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించి, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆసుపత్రి పారిశుద్ధ్య సిబ్బందికి నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది సూచనలు చేశారు.

# మార్గదర్శిలు ముందుకు రావాలి

మొదటిపేజి తరువాయి

నిలుస్తున్న మన ఆంధ్రప్రదేశ్, పీ4 కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వేయాలని కోరారు. పీ4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 లక్షలు, ఏలూరు జిల్లాలో 75 వేల బంగారు కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకుని బంగారు దత్తత తీసుకునే కార్యక్రమాలు వేగవంతంగా జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గంలో కుప్పంలో 250 మంది బంగారు కుటుంబాలను తొలి దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానికి ప్రజా ప్రతినిధులు, ధనికులు, పారిశ్రామిక వేత్తలు, భూసాములు వ్యాపారస్తులు, ఏన్నారైలు, ఉన్నతమైన ఉద్యోగులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునుటకు ముందుకు రావాలని కోరారు. 23,24 వార్డులలో 194 మందిని సర్వేచేసి బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ జాబితాలు వార్డ్ సచివాలయాలో పరిశీలన కోసం ప్రదర్శించడం జరుగుతుందని, బంగారు కుటుంబాలకు అర్హులా కాదా తెలుసు కోవచ్చునని, ఇంకా కొన్ని బంగారు కుటుంబాలు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొద్దుపరుస్తామని స్పష్టం చేశారు. ఈ వార్డులలో 37 మార్గదర్శకులుగా, 22 మంది సచివాలయం ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టరు అభినందించారు.మొదటి పీ4 వార్డులు గ్రామ సభలకు కార్యక్రమం హాజరు అవుతున్నానని నేనుకూడ కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, చదువుకుంటున్న పిల్లలు,ఏ ఆధారం లేని పెద్దలు,మధ్య వయసులో ఉండి ఆర్థికంగా వెసులుబాటు లేని కుటుంబాలను మొదటి ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. పీ4 కార్యక్రమం పూర్తిస్థాయి అమలుకు సమస్యలు, సలహాలు, సూచనలు తెలియజెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు కుటుంబాలు తమ అభిప్రాయాలను వివరించారు.బి.లోహిత మాట్లాడుతూ పీ 4 కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న అద్భుతమైన కార్యక్రమం అని నేను ఆర్థిక పరిస్థితుల వలన మధ్యలో డిగ్రీ చదువును మానివేసానని, మార్గదర్శకులు మా కుటుంబాన్ని దత్తత తీసుకుని నా చదువును కొనసాగించుటకు ముందుకు రావడం జీవితంలో మరుపురాని సంఘటన అని ఆనందం వ్యక్తం చేశారు,ప్రగడ సత్యవతి మా కుటుంబంలో ఇద్దరు నివసిస్తున్నామని పెన్షన్ వస్తుంది,రేషన్ కార్డు ఉంది మాకు గృహం లేదు మంజూరు చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ప్రత్యేక అధికారి కె.పంకజ్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, ఇన్చార్జి తహాశీల్దారు కె.గాయత్రిదేవి, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, వార్డు సచివాలయ ఉద్యోగులు, నగరపాలక సంస్థ సిబ్బంది,మాజీ కార్పొరేటర్, 34 వార్డు ఇంచార్చి దాకారపు రాజేశ్వరరావు, 33 వార్డు ఇంచార్చి కిలారుశెట్టి సంధ్యా శ్రీలక్ష్మి,మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

మొదటిపేజి తరువాయి

కృషి చేయడం జరుగుతుంది అని మంత్రి అన్నారు. కాళీపట్నం ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కూడా చేసేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రైతులు లేవనెత్తిన పలు భూ సమస్యలను ముఖ్యమంత్రిదృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కాళీపట్నం జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగిందని మంత్రికి వివరించారు. కాళీపట్నం రెవిన్యూ గ్రామ పరిధిలో జమీందారీ భూములకు సంబంధించిన హక్కుల సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డీవో దాసి రాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పొత్తూరి రామరాజు, మొగల్తూరు తహసిల్దార్ రాజ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి వరం సిఎం సహాయనిధి

మొదటిపేజి తరువాయి

కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని,ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని,తమఆనందాన్నివ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు తమహర్షాన్ని, కృతజ్ఞతను తెలిపారు. ఇలాంటిఎమ్,ఎల్,ఎ,నుమును పెన్నడూ చూడలేదని,ఇలాంటి ఎమ్,ఎల్,ఎ, మా కుటుంబాన్ని దేవుడిలా ఆదుకున్న మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త ఈదర ఎంపీటీసీ సభ్యులు బెక్కం వెంకట శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పాలకొల్లుకు చెందిన డి.ఎస్.పి చక్రధర్ రావు మృతి

మొదటిపేజి తరువాయి

యాదాద్రి జిల్లా కైతాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో ఘటన స్థలం వద్ద మృతి చెందారు. మరో గంటలో హైదరాబాదులోని వారి ఇంటికి చేరుకునే క్రమంలో ఈ విషాద ఘటన జరిగింది. ఆయనకు భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన పోలీసు శాఖలో విధినిర్వహణలో మంచి పేరు ప్రతిష్టలు సాధించారు. ఆయన అకాల మరణం పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

దాతల సహకారంతో వారి తల్లితండ్రుల పేరు మిద హెల్త్ సెంటర్లు నిర్మించుకోవడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఫ్రీ 4లో భాగంగా బంగారు కుటుంబాలకు దాతలు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ డెల్టా నీటి సంఘ అధ్యక్షులు కునాధరాజు మురళీకృష్ణంరాజు ఉండి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి జుత్తుగ నాగరాజు,మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి వెంకట సూర్య నారాయణ రాజు (బాబు) కొత్తపల్లి నాగరాజు ఎంపీపీ భూపతిరాజు సత్యం నారాయణ రాజు టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి పాల వెంకట చలపతి పాలకోడేరు సర్పంచ్ ఇంజెరి మరియమ్మ వెంద్ర సర్పంచ్ కడలి నాగేశ్వరీ కొండేపూడి సర్పంచ్ చింతపల్లి శివన్నారాయణ కోడేపూడి టీడీపీ నాయకులు చింతపల్లి పద్మనాభం ఎంపిడిఓ వి రెడ్డియ్యా తహసీల్దార్ ఎన్ భారతి విజయలక్ష్మి పాలకోడేరు కార్యదర్శి భంగారు గోపీ సంభందిత అధికారులు,కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని వినతి




**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం గుమ్మడ పల్లిలో గల పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులకు తగుచర్యలకు కృషిచేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వేలేరుపాడు సిపిఐ మండల సమితి శనివారం విజ్ఞప్తి చేసింది. అశ్వారావుపేటలో ఆయనను స్థానిక సిపిఐ నాయకులు కలసి విలీన మండలాల పరిస్థితి తెలియజేశారు. పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడటంతో వేలేరుపాడు, కుక్కునూరులో సుమారు 13వేల ఎకరాల పంటలు పండటానికి ఆధారం లేని పరిస్థితి నెలకొందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు మరమ్మత్తు పనులు జరిగేవని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాక ప్రాజెక్టు తెలంగాణలో ఉండటం ఆయకట్టు భూమి ఆంధ్రప్రదేశ్ లో ఉండడం వలన స్థానిక రైతులు పంటలు పండించడానికి చాలా కష్టతరమైందని తెలిపారు.గత ఏడాది వర్షాకాలంలో ఊహించని అధిక వర్షపాతం వలన ప్రాజెక్టుకు గండిపడిందని,దీంతో వేల ఎకరాల భూమి,వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని.తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న 3 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందేలా మరమ్మతులు పనులు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లో ఆధారపడి ఉన్న 13వేల ఎకరాల భూమి వర్షాధారమై పంటలకు నోచుకోలేదు. వ్యవసాయ కూలీలు మండలంలో వేల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సభ్యులు ఎండి మునీర్,గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము,సర్పంచ్ పిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాముడూరు సొసైటీ వైభవానికి పాటు పడతా



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :**మండలంలోని మాముడూరు సోసైటీ వైభవానికి పాటు పడతానని పి.ఎ.సి.ఎస్. చైర్మన్ భైరిశెట్టి దుర్గా రావు అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక సోసైటీ ప్రాంగణంలోజరిగిన కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.చైర్మన్‌గా భైరిశెట్టి దుర్గారావు, సభ్యులు గా దేవ త్రిమూర్తులు, దారపురెడ్డి కృష్ణ ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీ పి మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ, మండల, స్థానిక కూటమి నాయకులు,సోసైటీ రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# శోభనాపురం సొసైటీ చైర్మన్‌గా నలజాల ప్రమాణ స్వీకారం



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిధి శోభనాపురం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నలజాల హరిబాబు,త్రిసభ్య కమిటీ సభ్యులుగా తిరుపతి తిరుపతిరావు,చక్కిరాల గోపీకృష్ణలు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.త్రి సభ్యశనివారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ రైతు సోదరులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేస్తూ, రైతులకు రుణాలు అందజేయడం లోగాని,అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు,టిడిపి నాయకులు నెరుసు సతీష్, చిట్టినేని శివరామకృష్ణ,మడుపల్లి గోపాల్, ఎస్ ఎస్ బాబు,నూతలపాటి నాగభూషణం,చౌటుపల్లి విక్టర్ బాబు, పామర్తి నరసింహారావు, వీరాబత్తిన జోషి, ఆరేపలల్లి శ్రీనివాసరావు, మసిముక్కుగంగరాజు,మొర్ల నాగరాజు,ముల్లంగి శ్రవణ్, నీలపాల రమేష్, జన్యువుల రాజశేఖర్,ఉప్పు వెంకటేశ్వరావు,ఆగిరిపల్లి మండల మాజీ బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.

## ప్రముఖ కళాకారుడు 'కర్ర' ఇకలేరు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక నాటక కళాకారుడు,రచయిత కర్ర సత్యనారాయణ (75)శనివారం తెల్లవారు జామున పరమ పదించారు, ఆయన భౌతికకాయాన్ని మాజీ హెూం శాఖ మంత్రి చే గొండి వెంకట హర రామ జోగయ్య సందర్శించి నివాళులు అర్పించారు.కర్రసత్యనారాయణ ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య, సుందరానికి తొందరెక్కువ, రుక్మిణి వంటి సినిమాల్లో నటించి, నాటకాలకు రచనలు, అందించేవారు, సినీ ప్రముఖులైన రవి రాజా పినిశెట్టి, స్వర్గీయ ఎమ్మెస్ నారాయణ వంటి సినిమా వారితో పరిచయాలు ఉండేవి, రాజకీయ నాయకులు, కళాకారులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు,

## వాడవాడలా టీడీపీ నేత శ్రీధర్ జన్మదిన వేడుకలు

### పలువురు ప్రముఖుల చే 30 వార్డులలో సేవా కార్యక్రమాలు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 30 వార్డులలో సుమారు 35 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన దేవాలయాల్లో శ్రీధర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖల చేతుల మీదగా 300 మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు. సుమారు 15 పాఠశాలలో చిన్నారులతో కేకులు కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. 8 చర్చిలలో ప్రార్థనలు పేదవారికి దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రెండు అన్న క్యాంటీన్ సెంటర్ల వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ చిన్న కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ శోభారాణి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి పలువురు నాయకుల పర్యవేక్షణలో వృద్ధులకు దుప్పట్లు, బట్టలు పండ్లు పంపిణీ చేశారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు.

# నేడు ఛలో పొన్నూరు

### దళితుల ఆత్మగౌరవ పోరాట యోధుడు కత్తి పద్మారావు జన్మదిన వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దళిత ఉద్యమ మహానేత, స్ఫూర్తిదాత, మహాకవి, రచయిత అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు 72వ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా పొన్నూరు లుంబిని వనంలో జరుగుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ సీనియర్ నాయకులు నేతల రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కత్తి పద్మారావు జన్మదిన వేడుకతో పాటు "మనదేశం మనరాజ్యాంగం","సావిత్రిభాయి పూలే", "విజయానికి పదకొండు మెట్లు"పుస్తకాల ఆవిష్కరణ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యంఎల్ సీ గోరటి వెంకన్న, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, ప్రముఖ సైకాలజిస్ట్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, బియస్ రాములు, డాక్టర్ కొయి కోటేశ్వరరావు, చింతపల్లి గురు ప్రసాద్ తదితరులు పాల్గొంటున్నారని వివరించారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సత్వరమే న్యాయం



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు సత్వరమే పరిష్కారం చేసుకునే అవకాశాన్ని నేషనల్ లీగల్ సర్వీసెస్, స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ,జిల్లా లీగల్ సర్వీస్ కల్పించడం జరిగింది అని "మధ్యవర్తిత్వం" పై ప్రత్యేక శిక్షణ పొందిన న్యాయవాదులు ఎన్ .కుమార్‌రత్నం కె.కరుణ్ కుమార్ లు తెలిపారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఏ.వాసంతి ఆదేశాల మేరకు కంసాలిబేతపూడి జొన్నలగరువు పంచాయతీ కార్యాలయంలో ఏక కాలంలో మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం చేసుకునేదిశగా అవగహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన న్యాయవాదులు మాట్లాడుతూ సమాజంలో సామాన్య ప్రజలకు సమన్యాయం పొందేందు కు మంచి అవకాశం ఉన్నట్లు తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో తదితర కేసులు మధ్యర్తిత్వం ద్వారా కేసులు రాజీ చేసుకుంటే డబ్బు, సమయం నష్టపోకుండా ఉంటుందనీ,ఈ మధ్యవర్తిత్వం ఇరుపక్షాల కక్షిదారులు, న్యాయవాదుల సమక్షంలో జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా వివాహ సంబంధమైన కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఆస్తి తగాదాలు మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన న్యాయం పొందే అవకాశం ఉంద న్నారు. ఈ కార్యక్రమానికి జొన్నలగురువు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎస్. లలితకుమారి.

సెక్రెటర్లు పి,నాగగణేష్, ఎస్ దిలీప్ కుమార్, నర్సాపురం రూరల్ పి.ఎస్.హెడ్ కానిస్టేబుల్ వై ఏడుకొండలు, పి.ఎల్.విలు ఎం.విజయ్ కుమార్, ఎస్ దుర్గా ప్రసాద్, విఆర్వో పి.రామాంజనేయచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్





**మొగల్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కాళీపట్నం కాళీపట్నం (వెస్ట్) గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన సుపరిపాలన తొలి అడుగులో ఇంటింటికి క్యాంపెనింగ్ శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,ప్రభుత్వ విప్, బొమ్మిడి నాయకర్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఉమ్మడి ప.గో జిల్లా డీసీఎంస్ చైర్మెన్ చాగంటి మురళీ కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఈ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్. శిరిగినిడి రాజ్యలక్ష్మి, గుడాల సునీత,బొర్రా చిన్నాయమ్మ,మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, సత్తినేని బాబ్జీ, కాళీపట్నం టీడీపీ అధ్యక్షులు జక్కంశెట్టి ఏడుకొండలు, జోగి రాధాకృష్ణన్,నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, నరసాపురం మండల కార్యదర్శి అందే రామకృష్ణ, జక్కంశెట్టి బాలాజీ,శంకుభాస్కర్నాయుడు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర,నియోజకవర్గ,పట్టణ, మండల, గ్రామ, అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి







## ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ

**పెనుగొండ,మేజర్న్యూస్:**విద్యార్థులు వారి భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడంలో గురువులతో పాటు వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని, ప్రతి బిడ్డకు వారి తల్లిదండ్రులే తొలి గురువులని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ అన్నారు. సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ వంటివాటి మత్తులో విపరీత ధోరణులకు లోనుకాకుండా,ప్రతివిద్యార్థి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తెలియజేసే విషయాలు గ్రహించి నైతిక విలువలు పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సూర్యనారాయణ అన్నారు. ఈనెల 27 ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకుని, మార్చి 2025 ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ విభాగాలలో ప్రథమస్థానము పొందిన పెదపూడి సుప్రియ (బై పి సి 984), కందుల భవాని ( సిఇసి 922), కొండవీటి ఆదిత్య యశస్వి (అక్కౌంటింగ్ అండ్ టాక్సేషన్ 987) ల తల్లిదండ్రులను అభినందించి సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరి అండ్ కరస్పాండెంట్డా. కలిదిండి రామ చంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్ తదితర పాలకవర్గ సభ్యులు అభినందించారు.ఈకార్యక్రమంలో కె.సోనికుమారి,ఎస్ మీరాషరీఫ్, జిసూర్యప్రకాష్, టిరూపవల్లి, టి.సూర్యనారాయణ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొని తల్లిదండ్రులను అభినందించారు.

# రైతులకు సబ్సిడీపై ఆధునిక పనిముట్లు





## ఎమ్మెల్యే చింతమనేని

**పెదవేగి,మేజర్న్యూస్** :సబ్సిడీపై రైతులకు ఆధునిక పనిముట్లు అందించడం ద్వారా రైతాంగానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయంపలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన పలువురు రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేసేందుకు దెందులూరు మండలంలో 80శాతం సబ్సిడీతో రూ.10లక్షల రూపాయల విలువైన 8వ్యవసాయ సంబంధిత డ్రోన్ పరికరాలను కూడా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే పామాయిల్ రైతులకు, శ్రామికులకు కూడా ఉపయోగపడే విధంగా, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్లాస్టిక్ వంటి మిశ్రమాలతో తయారయ్యే ఆయిల్ పామ్ గెలల కోత పరికరాలను నూరు శాతం సబ్సిడీతో సహా అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని , పోలవరం ప్రాజెక్టు పూర్తి అవడంద్వారాలక్షలాదిఎకరాలు సస్యశ్యామలం చేయటం ద్వారా రైతాంగానికి మరింతగా వారి అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం దోహదపడుతుందని ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురునాయకులు కార్యకర్తలు అధికారులు అభిమానులు పాల్గొన్నారు.

# రుస్తుం బాధలో అభివృద్ధి పనులకు మంత్రి 'అనగాని' భూమి పూజ



నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ : మండలంలోని రుస్తుంబాద గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శనివారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. సర్పంచ్ బందెల భారతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. గ్రామంలోని గాది వారి తోటలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ డ్రైన్, సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, వైస్ సర్పంచ్ ఎడ్లపల్లి కాశి అన్నపూర్ణ, బందెల రవీంద్ర, వలవల నాని, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆ కేనా చంద్రశేఖర్, డొల్ల జగన్, యడ్లపల్లి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## తనపై వచ్చిన ఆరోపణలు అన్ని అవాస్తవాలే

### తాడేపల్లిగూడెం విద్యాశాఖ అధికారి వి.హనుమ



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** ఒక ఉపాధ్యాయ సంఘం నాయకులు, కొందరు ఉపాధ్యాయులు,తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలేనని తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ ఖండించారు. ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు.దీనిపై ఎంఈఓ హనుమను స్పందించారు. తాను మండల విద్యాశాఖ అధికారిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుకూలంగా పనిచేస్తున్నాను అన్నారు. దీనివలన కొంతమందికి ఇబ్బంది కలిగి ఉండవచ్చును అన్నారు. ఆకారణంగా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తిప్పి కొట్టారు. అవన్నీ అబద్ధాలని కొట్టి పారేశారు. అయితే ఈ నెల 15వ తేదీ రాత్రి మద్యం సేవించి తాను ఒక ఉపాధ్యాయుడితో మాట్లాడిన మాటలు తప్పు అను భావిస్తే తాను కూడా దాని పట్ల విచారం వ్యక్తం చేస్తున్నానన్నారు. తాను కావాలని ఉద్దేశపూర్వకంగా ఎవరిని దూషించలేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరికైనా తన వలన ఇబ్బంది కలిగిన, తన మాటలు బాధించిన అన్యధా భావించవద్దని ఎంఈఓ హనుమ కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ విద్యా బోధనతో భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని తన లక్ష్యమని ఎంఈఓ వి.హనుమ తెలియజేశారు.

## శ్రీరామ్ నగర్ ఎంపియుపి పాఠశాలకు 3 ఫ్యాన్‌లు బహుకరణ



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు 4వ డివిజన్, ఎం.వి.య౦౦వి స్కూల్ శ్రీ రామ నగర్ పాఠశాలకు టి.వి.సుబ్బారావు సెక్రటరీ, ఏలూరు కోపరేటివ్ హౌస్ మార్టిగేజ్ సొసైటీ పాఠశాల సౌకర్యాలు లేమి చూసి 3 ఫ్యాన్ లు బహుకరణ చేశారు.

పాఠశాల విద్యా కమిటీ తరపున వారికి ధన్యవాదాలు తెలిపినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేతాళ సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రూ.1కోటి 42 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు

## ప్రారంభోత్సవాలు చేసిన ఉపసభాపతి రఘురాం కృష్ణంరాజు



**ఉండి,మేజర్‌న్యూస్:** రూ.1కోటి 42 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ఉప సభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఉండి మండలం పాందువ్వ గ్రామంలో 80 లక్షల 90 వేలుతో నిర్మించిన వాటర్ ట్యాంకు మైక్రో ఫిల్టర్ బెడ్ లను ప్రారంభించి అక్కడనుండి కలిగుట్ల గ్రామంలో 52 లక్షల 40, వేలుతో నిర్మించిన సిసి రోడ్లు మైక్రో ఫిల్టర్ బెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ. ఉండి నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా మైక్రో ఫిల్టర్ బెడ్‌లను నిర్మించడం జరుగుతుందని వారు సూచించారు. గ్రామాలలో కలుషితనీరు నివారించి స్వచ్ఛమైన నీరును త్రాగునీటి చెరువులలోకి వదలడంతోపాటు మినరల్ వాటర్ ను అందించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కనుమూరి భరత్ వర్మ, కొత్తపల్లి నాగరాజు, గ్రామ సర్పంచ్ లు సాగిరాజు యముని ప్రియాంక గ్రామ పార్టీ అధ్యక్షులు దెందుకూరి శ్రీనివాస్ రాజు మాదిరెడ్డి సూర్య సత్యనారాయణ , యశోద కృష్ణయ్య,, నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి రూ.10వేల సహకారం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన లంక అప్పారావు శర్మ (జనసేన పంతులు) పాలకొల్లులో ప్రమాదనికి గురై మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి పార్టి తరుపున సహాయం అందేలా చూస్తానని ,డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తెలిపారు. గౌరవ వేతనంను చాగంటి ఉమానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ 10, ఆర్థిక సహాయాన్ని చాగంటి మురళీకృష్ణ అందజేశారు.

తనకు ప్రభుత్వం ద్వారా ప్రతినెల వచ్చే గౌరవ వేతనం ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అందిస్తామన్నారు. దీనిలో భాగంగా పదివేల రూపాయలును లంక వెంకట్ కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకర్ణేశ్వర స్వామి వారికి వెండి ఆభరణాలు వితరణ



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం గోకర్ణపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం శృంగవరప్పాడు గ్రామానికి చెందిన అత్యం శోభనాద్రి ఆయన భార్య కనకదుర్గ వారి కుమారులు భార్గవ సాయి కుమార్, ఈశ్వర్ మణికంఠ కుటుంబ సమేతంగా కలసి స్వామివారికి 10 కేజీల 869 గ్రాములతో వెండి జార ఝాటం, నాగాభరణం బహుకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి అర్చక స్వాములు పాలపర్తి శ్రీహరి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి వెండి ఆభరణాలకి సంపోక్షణ కార్యక్రమం నిర్వహించి స్వామివారికి అలంకరణ చేసి సుగంధ పరిమళ దివ్యాలతో విశేష పూజలు చేయించి స్వామివారికి తీర్థప్రసాదములు సమర్పించినారని ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఆశీస్సులు ఆ కుటుంబం పై ఉండాలని స్వామివారిని వేడుకున్నారని తెలిపారు.

## యలమంచిలి సొసైటీ అధ్యక్షులుగా బొప్పన హరి కిషోర్ ప్రమాణ స్వీకారం



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైనయల మంచిలి సొసైటీ అధ్యక్షులుగా టిడిపి నేత బొప్పన హరి కిషోర్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొంతేరు సొసైటీ అధ్యక్షులుగా బత్తుల రాజు ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ మెంబర్లుగా కాసా సత్య నరసింహ సాయి, దొంగ శ్రీనివాసరావు, దొంగ శ్రీనివాస్, పారుపల్లి సత్యనారాయణ పులపర్తి వీరస్వామి ఎంపికయ్యాఅయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు టిడిపి సీనియర్ నాయకులు ఆరిమిల్లి రామ శ్రీనివాస్, పీతల శ్రీనివాస్, బొప్పన సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి కృషి



### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పోలవరం నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రిబాల రాజు పేర్కొన్నారు. శనివారం రోడ్లు, భవనాలశాఖ అధికారులతో బర్రింకల పాడుక్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖా ఎస్. ఈ కె. విజయరత్నం, ఈ. ఈ వై. వి. కృష్ణబాబూజీ,డి. ఈసి. హెచ్. హరికృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధానరహదారులపై మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనుసంధాన రహదారుల అభివృద్ధికి వేగం పెంచాలి అని అన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా అవసరమైన ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# పథకాలు తీసుకుంటున్న ప్రజలే స్పందించాలి





## – ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ 6 అమలు తో పాటు అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నామని కానీ వైసిపి మూకలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయని ఆ విమర్శలను ప్రజలే తిప్పికొట్టాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం మండలం పుల్లాయిగూడెంలో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాల సమస్యలు తెలుసుకునేందుకు కూడా సహసించలేదని పరదాల మాటున కాలం గడిపారన్నారు.

కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిత్యం తపిస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. పుల్లయ్యగూడెం గ్రామంలో ఈ సందర్భంగా గ్రామ నాయకులు గ్రామంలో భూములు ఆన్లైన్ కావడంలేదని, గత ప్రభుత్వం ఇచ్చిన కాలనీలో కనీస వసతులు లేవని, గ్రామంలో రోడ్లు నిర్మించాలని, గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని తదితర సమస్యలను ఎమ్మెల్యేకు నివేదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు గ్రామ సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను ఒక ప్రణాళిక వేసి తనకు అందివ్వాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరించే దశగా అధికారులు వ్యవహరించక పోతే సహించేది లేదని పనిచేయని అధికారులు వేరే చోటికి బదిలీ పై వెళ్ళిపోవచ్చు అని సూచించారు. అనంతరం గ్రామంలో రూ 5 లక్షలతో నిర్మించిన గ్రామంలోని చెరువు కు రేవుతో పాటు స్నానాలు చేసేందుకు షవర్, ప్రజలకు వాటర్ ట్యాంకు నీళ్ల అందించే బోరు లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, సర్పంచ్ చీకట్ల పుష్ప లక్ష్మీ కుమారి మల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎం విశ్వనాథ్, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, కొండపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన స్థూపానికి రెడ్డప్పల నాయుడు శంకుస్థాపన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గాంధీ మైదానం వద్ద శనివారం 17వ డివిజన్ జనసైనికులు ఏర్పాటు చేస్తున్న నూతన జనసేన స్థూపం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ లక్కింశెట్టి కిరణ్ ఆహ్వానం మేరకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు హాజరై శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక 17వ డివిజన్ జనసైనికులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు బిగించడం పట్ల నిరసన




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చెప్పిందల్లా చేసిన గత వైసీపీ ప్రభుత్వం తీరుగా కూటమి ప్రభుత్వం చేయడం తగదని సిపిఎం కార్య దర్శి వర్గ కార్యదర్శి కేతా గోపాలన్ అన్నారు.శనివారం మండలం లోని పెనుమంట్ర, గరువు, పొలమూరు, మాముడూరు తదితర గ్రామాల్లో స్మార్ట్ మీటర్లు బిగించడం పట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.అప్పటి ప్రభుత్వం హయాంలో వ్యవసాయానికి పంపుసెట్లు కు మీటర్లు బిగించి నందుకు రైతులు పెద్ద ఎత్తున ఆనాడు ప్రభుత్వాన్ని వ్యతిరేకించగా రాత్రిపూట ఎవరికి తెలియకుండా దొంగ చాటున బిగించిన పంప్ సెట్లకు సబందించి,అన్నదాతలు ఆగ్రహించిన నేపథ్యంలో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం యువ నాయకుడు లోకేష్ పంపుసెట్లు బద్దలు కొట్టమని చెప్పిన పెద్దమనుషులు అధికారులకు వచ్చిన తర్వాత జగన్ దారిలోనే నడవడం విడ్డూరంగా ఉందని సిపిఎం జిల్లా నాయకులు ఆకుల హరే రామ్ అన్నారు.

కూటమి ప్రభుత్వం ఆదాని సేవలో ఆదాని మీటర్లు మన ఇళ్లకు బిగించడాని వ్యతిరేకించాలని హరే రామ్ పిలుపునిచ్చారు. దళంకి పెనుమంట్ర మండల కార్యదర్శి కేప్రసాదు నాయకత్వహించారు . సిపిఎం నాయకులు బి విజయకుమార్ వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు . సిపిఎం పార్టీ సభ్యులు తూటే సురేష్, పిల్లి శ్రీనివాసు, చింతపల్లి అప్పారావు, భాస్కర రావు, గంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

## వర్తమాన సమాజానికి గౌతమ్ బుద్ధుని బోధనలు అవసరం



**ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** వర్తమాన సమాజానికి గౌతమ్ బుద్ధుని బోధనలు అవసరం ఉందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరంలో ఈనెల 29న జరిగే 'బుద్ధినితో నా ప్రయాణం' తెలుగు నాటకం బ్రోచర్‌ను శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నాటకాన్ని ప్రదర్శించడం గొప్ప విశేషమని, ఇప్పటికే 16 జిల్లాల్లో బుద్ధినితో నా ప్రయాణం తెలుగు నాటకం ప్రదర్శించడం జరిగిందన్నారు. ది బుదిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోనా జోసఫ్ మాట్లాడుతూ సమాజానికి గౌతమ బుద్ధుడు జీవిత చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ నాటకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, జనరల్ సెక్రటరీ కొల్లి శ్రీనివాస్, ఎం శ్రీకర్, కమలాకర్, గాతల సందీప్ పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల లైబ్రేరియన్ ఎన్‌సిహెచ్ రామకృష్ణ



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** జిల్లా అంతర్గత బదిలీలలో భాగముగా యండగండి శాఖ గ్రంథాలయంలో లైబ్రరీనిగా విధులు నిర్వహించిన ఎన్‌సిహెచ్ రామకృష్ణ ద్వారకాతిరుమలశాఖ గ్రంథాలయంలో నూతన గ్రంథాలయ అధికారిగా బాధ్యత లు చేపట్టారు.

## ఘనంగా వెంకటాచార్యులు జన్మదినోత్సవ వేడుకలు



ఉండి,మేజర్‌న్యూస్: ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామ సర్పంచ్ భర్త సురవరపు వెంకటాచార్యులు జన్మదినోత్సవ వేడుకలు ఎన్ఆర్‌పి అగ్రహారం బీసీ కాలనీలో అభిమానుల నడుమ వైభవంగా నిర్వహించారు.ముందుగా వెంకటాచార్యులకు పూలదండ వేసి సాలువాతో సన్మానం చేసి,కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటాచార్యులు మాట్లాడుతూ.

ఇంతమంది అభిమానుల నడుమ నా జన్మ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.మీ అందరి ఆధార అభిమానాలు ఎల్లప్పుడూ నాపై ఇలానే ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బురిడి సురేష్ బాబు, మాదే ఏసు, మునుకోలు గోపాలం, బురిడి లోకనాథం, కొత్తకోట అనిల్ కనకారావు, రౌతు సురేష్, ఎర్రం శెట్టి శ్రీను, బురిడి కేశవ మునుకోలు శ్రీను, దుర్గాసి ధనుంజయ, కురిటి సుబ్రమణ్యం, మాదే సురేష్, మాదే రమేష్, మునుకోలు రామరాజు, బీసీ కాలనీ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** కైకలూరు 114,115 వ బూత్ లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్, శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వీర బత్తిన సుధా మాట్లాడుతూ మంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో నూతన రోడ్లు త్రాగునీటి సమస్యలను రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని ఇరిగేషన్ డ్రైనేజీలు సమస్యలు పరిష్కరించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందుతుంటే చూసి ఓర్వలేక వైసిపి నేతలు పిచ్చివాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరులకు బిజెపి నేతల ఘన నివాళులు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో భీమవరంలో శనివారం క్విట్ ఇండియా స్తూపం వద్ద జిల్లాకు చెందిన కార్గిల్ యుద్ధ వీరులను ఘనంగా సన్మానించి, అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పట్టణ పురవీధుల గుండా కాగడాలతో నినాదాలు ఇస్తూ కార్గిల్ అమర వీరులకు జోహార్లు అర్పించారు.పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో 527 మంది అమరులయ్యారని, వారికి ఆత్మశాంతి చేకూరాలని కోరారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్, తోట గంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కాయిత సురేంద్ర, కోరా రామ్మూర్తి, ఇంజేటి వెంకటేశ్వర్లు, శీలం లక్ష్మీపార్వతి, అడబాల శివ, ఓబిలిశెట్టి ప్రసాద్, షేక్ మొహద్దీన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమర వీరులకు ఘన నివాళులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్.యం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు భవానీ ప్రసాద్ రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 19 ఏళ్ల కిందట సరిగ్గా జూలై 26న కార్గిల్‌లో భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడిందనీ.

ఉగ్రవాదుల ముసుగులో పాక్ పాల్పడిన అరాచక క్రీడను తిప్పికొట్టింది భారత సైన్యం అని వివరించారు. కశ్మీర్‌లో పాగా వేయాలనుకున్న పాక్ కుటిల ప్రయత్నానికి మన భారత జవాన్లు చెక్ పెట్టారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర రావు. మధు. నందిని. ,వీరమరణం పొందిన అమర జవాన్లకు గురించి విద్యార్థులకు వివరించి తదనంతరం అంజలి ఘటించారు.

## పెనుమంట్ర సొసైటీ అభివృద్ధికి కృషి

**నూతన చైర్మన్ జవ్వాది సురేష్ వెల్లడి**



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :**పెనుమంట్ర సొసైటీ కొందరి స్వార్థం వల్ల గతంలో పొందిన చెడ్డ పేరు తొలగి పోయేలా చేసి, ప్రగతి పట్టాల మీద నిలుపు తానని పి.ఎ.సి.ఎస్. నూతన చైర్మన్ జవ్వాది సురేష్ అన్నారు.శనివారం మధ్యాహ్నం స్థానిక సోసైటీ వేదిక వద్ద జరిగిన సొసైటీ త్రి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయనతో పాటు సత్తి సత్యానంద రెడ్డి, పొన్నమండ విజయ నరేష్ కుమార్‌లు ప్రమాణం చేశారు.జనసేన పార్టీ నుండి తనకు ఈ అవకాశం ఇచ్చిన మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని తనయులు పితాని వెంకట్, టి.డి.పి. మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామ కృష్ణ, జనసేన మండల కమిటీ అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, స్థానిక నాయకులు గంటా వాసు, గోపరాజు మారుతీ కృష్ణ, కూటమి నాయకులు, సొసైటీ రైతు సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంగా నర్సాపురం పునఃపరిశీలించాలని కోరుతూ రెవెన్యూ మంత్రికి వినతిపత్రం



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రముగా నర్సాపురంను కొనసాగించేందుకు పరిశీలన చేయాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చాగంటి నరేంద్ర, ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందించారు. బ్రిటిష్ కాలం నుండి నరసాపురం ఎంతో చారిత్రక నేపథ్యం కలిగి పార్లమెంటు కేంద్రంగా, డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందని, జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వసతులు నరసాపురంలో ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని డివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రం ప్రకటించారని నరసాపురం విషయంలో అన్యాయం జరిగిందని మంత్రికి వివరించారు. సముద్రశివారు ప్రాంతం కావడంతో అభివృద్ధిలో వెనకబడిందని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే ఈ తీర ప్రాంతమంతా అభివృద్ధి అవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. నరసాపురంలో ఉండాల్సిన జిల్లా కేంద్రం భీమవరం వెళ్లడంతో ఈ ప్రాంతం బాగా వెనకబడి పోతుందని మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో నడిపూడి కృష్ణ, కొండేటి శ్రీను, చాగంటి మల్లికార్జునరావు, జొన్నల సతీష్, కంకటాల హనుమాన్ మెకానిక్ భాను, భోగి రెడ్డి నాగరాజు, పరస మురళి, సంకు ఘనతేజ్, తోట రోహిత్, గరగ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రప్ప నాయుడుపాలెం సొసైటీ అధ్యక్షుని ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే చింతమనేని





**వినుకొండ/పెదవేగి,మేజర్‌న్యూస్ :**గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గం గురప్ప నాయుడు పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఛైర్ పర్సన్ ముంద్రు సుబ్బారావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో మంత్రి సవితమ్మ , శాసనస భ్యులు జీవి ఆంజనేయులు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి పాల్గొన్న చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్:** యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏలూరు రూరల్ పరిధిలోని కోడెలు రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. ఏలూరు రూరల్ ప్రాంతానికి చెందిన కానూరు సాయిబాబా (30) స్థానికంగా మెకానిక్‌గా పని చేస్తూ జీవిస్తున్నాడు ఇతనికి గంగాభవానితో వివాహం అయింది భార్యాభర్తల మధ్య విభేదంతో వీరు విడిగా ఉంటున్నారు.శనివారం ఇంటి వద్ద ఫ్యాన్‌కు ఉరివేసుకొనిఆత్మహత్యకు పాల్పడ్డాడు.రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదర్శవంతమైన పాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**పారదర్శక విధానాలను వేగవంతంగా అమలు చేస్తూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. తనను కలిసేందుకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి ధైర్యం చెప్పి, అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ అరాచక విధానాలకు చరమగీతం పాడి అత్యంత పారదర్శక విధానాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలనను కొనసాగిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 65 ఏళ్ళు పైబడిన వృద్దులకు, వికలాంగులకు రేషన్ పంపిణీని పరిశీలించిన జెసి

**తొలిరోజు సాయంత్రానికి 20 శాతం పంపిణీ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో 65ఏళ్ళు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి రేషన్ షాపు డీలర్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్నిఏలూరులో శనివారం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో మొత్తం 76,193 మంది 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు ఉన్నారని, వీరికి ప్రతినెల 26వ తేదీ నుండి ఆనెల చివరినాటికి డీలర్లు వారి ఇంటికి వెళ్లి రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలో 26వ తేది ఉదయం పంపిణీ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 15,154 కార్డుదారులకు (19.89 శాతం) రేషన్ సరుకులు డీలరు ద్వారా డోర్ డెలివరీ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి విల్సన్, సిబ్బంది ఉన్నారు.

# 7నుండి చిన్న వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రము ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలంలో వచ్చేనెల7వ తేదీ నుంచి10వ తేదీ వరకు శ్రీవారిపవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధి కారి ఎన్వి సత్యనారాయణమూర్తి ఒకప్రకటనలో తెలిపారు.ఈ ఉత్సవాలు జరిగే నాలుగు రోజులు స్వామివారి ఆర్జిత సేవలు నిలిపి వేయనున్నట్టు ఈ ఓ తెలిపారు.ఆలయంలో తెలిసీ తెలియక జరిగే తప్పుల ప్రాయశ్చిత్తం నిమిత్తం ఏటా ఈ పవిత్రోత్సవాలను జరపడం ఆనవాయితీగా వస్తుందని ఆయిన పేర్కొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** గణపవరంలో సుపరిపాలన తొలి అడుగులో కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు హాజర య్యారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు , రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కుకునూర్,మేజర్‌న్యూస్ :** గోదావరి పెరుగుతున్న కారణంగా మండల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరు కూడా గోదావరి దగ్గరకు స్థానాలకు వెళ్లకూడదని పడవలపై చేపల వేటకు కానీ ఇతర ఏ పనులకు కూడా గోదావరి చుట్టుపక్కలకు వెళ్ళకుండా ఉంటూ అధికారులకు సహకరించాలని ముఖ్యంగా గొమ్ముగూడెం సీతారామపురం దాచారం బెస్తగూడెం మరి కొన్ని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయి కేసులో ఐదుగురు వ్యక్తులకు రిమాండ్



**ఆకివీడు మేజర్‌న్యూస్ :**ఆకివీడు ఎస్సై ప ా న ు వ ు ం తో ం నాగరాజుకు వచ్చిన సమాచారం మేరకు స్థానిక వెంకయ్య వయ్యేరు రైల్వే బ్రిడ్జి సమీపంలో పోలీసులు, రెవెన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సమయంలో 300 గ్రాముల గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై గంజాయి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.